# కాపీనం గారు!

యస్. వివేకానంద

భజగోవిందం చెట్టు కింద ప్లీడరేం కాదు.

'లా' చదువుకునే రోజుల్లోనే తాను సుప్రీం కోర్టు జస్టిస్ అయి పోయినట్టే కలలు కనేవాడు.

ఒంట్లో చెంచాడు కండ లేకపోయినా తానొక అందగాడినని ఫీలింగ్. మనిషి ఆరడుగులుంటాడు! తెల్లటి శరీర ఛాయ, నల్లటి వుంగరాల క్రాఫింగు, గుంట కళ్లు. గ్రద్దముక్కు, మనిషి వికారంగా మాత్రం వుండడు.

పిసినారితనానికి పరాకాష్ఠ కాపీనం. అంటే సుపర్లేటివ్ డిగ్రీ అన్నమాట!

ఈ కథలో హీరో భజగోవిందం సుపర్లేటివ్ డిగ్రీకి చెందిన వాడనటానికి వెనకాడక్కర్లేదు.

మనిషి పీలగా వున్నా, కంఠధ్వని మాత్రం ఘంటసాల వారి శ్రుతిని పోలి వుంటుంది. మోట్లాడుతుంటే కంచుకంఠంలాగా ఖంగున మోగుతుంది.

కోర్టులో కేసులు ప్లీడ్ చేస్తున్నప్పుడు అతని శ్రావ్యమైన కంఠ మాధుర్యానికి జడ్జిగారు సైతం ఆలకిస్తూ కళ్లు మూసుకుంటారు తన్మయంతో—

భజగోవిందం వాయిస్‌లో గల గ్రేట్‌నెస్ అతని వాయిసే.

న్యాయశాస్త్రాన్ని ఔపోసన పట్టి, న్యాయకోవిదుడనే బిరుదు సంపాదించుకున్న అహోబిళం గారి వద్ద రెండేళ్లపాటు అప్రెంటిస్ చేసి, బోలెడంత అనుభవాన్ని సంపాధించాడు.

ఇండిపెండెంట్‌గా ప్రాక్టీసు పెట్టి, వంశపారంపర్యంగా అచ్చొచ్చిన డొక్కు సైకిల్‌ని బాగు చేయించి, కోర్టుకెళ్లటం ప్రారంభించాడు భజగోవిందం.

టూ వీలరన్నా కొనుక్కోవచ్చుగా అంటే, పెట్రోలుకి బోలెడు ఖర్చు! అదెందుకు దండగ అంటాడు.

దాన్ని కొనాలంటే రమారమి అరలక్ష కావాలి! ఎక్కడ్నుంచి తేను? అంచేత పెళ్ళినాడు మామగారికి టెండరేయొచ్చని ఆలోచనను పెండింగ్‌లో పెట్టాడు.

ఒకసారి హోటల్ ముందు సైకిల్ పెట్టి స్టాండ్ వేసి లోనికెళ్లి కాఫీ తాగివచ్చేలోగా ఎవడో దొంగ వెధవ ఆ డొక్కు సైకిల్‌ని కాస్తా కాజేశాడు.

పోలీసు రిపోర్టిద్దామని వెడితే సీటుమీద అర్ధరూపాయి పెట్టి నో, పావలా ఖరీదు చేయని దరిద్రపుగొట్టు సైకిలు పోయిందనే కంప్లైంటు రిజిస్టర్ చేసుకునేటందుకు ఎస్సై ససేమిరా వల్ల కాదనటంతో, పుట్టెడు దుఃఖంతో ఇంటికొచ్చిన భజగోవిందం, సైకిలు పోయిందన్న దిగులుతో వారం రోజులపాటు తిండి మానేశాడు. అసలే అర్బకుడా... అందునా లంఖణాలతో చిక్కి, శల్యమైనాడు.

అప్పటి నుంచి క్లయింట్స్ ఖర్చుతో ఆటోలో కోర్టుకెళ్లడానికి అలవాటు పడ్డాడు.

ఓస్ అంతేనా?— నిద్ర లేచింది మొదలు పచ్చి మంచి నీళ్లు కూడా తాగడు. పది గంటల కల్లా కోర్టుకెళ్లి ఎంచక్కా క్లయింట్ నెత్తిన చెయ్యి పెట్టి బొజ్జ నిండా టిఫిన్ దట్టించి, మధ్యాహ్నం లంచ్ కూడా వాళ్ల నెత్తినే చేయి పెట్టి, క్లయింట్స్‌ని గొరగడానికే అలవాటు పడ్డాడు.

అదేమంటే, లాయర్ వృత్తి అంటే అంతే మరి అంటాడు. సర్వవేళా సర్వావస్థల యందు క్లయింట్ మీద వాలిపోతేనే మాక్కాస్త గిట్టుబాటుగా వుంటుంది. ఇదస్సలు సీరియస్ మేటర్ కానే కాదు అనేసి పళ్లికిలిస్తాడు.

భజగోవిందానిది లేట్ మేరేజ్. ఎంతో మంది అమ్మాయిలకు ఇతగాడు నచ్చలేదు.

చివరికీ, ఐశ్వర్యారాయ్ వంటి యంగ్ హాండ్సమ్ గరల్‌కి



ఇతగాడు పిచ్చిపిచ్చిగా నచ్చేశాడు.

అక్కడితో పెళ్లి ఖాయమైందీ.

పెళ్లికి 'లా' చదివే రోజుల నుండి ఆత్మీయులైన రాంబాబుని, గవర్రాజునీ కూడా పిలవలేదు.

000

'చూశావా... భజగోవిందంగాడు మనల్ని పెళ్లికి పిలవలేదు...' వెధవ మొహం పెట్టాడు గవర్రాజు.

'పోన్లేరా... టేకిట్ ఈజీ...' భుజం తట్టాడు రాంబాబు.

'అసలు విషయం నేను కూపీ లాగాను. వాడి పెళ్లాం అందంగా వుంటుందట! నాకు తెలీక అడుగుతానూ... వాడికి అంతటి రంభ లాంటి వైఫ్ దేనికిరా?' కోపంతో రెచ్చిపోయి ఈర్ష్య ప్రకటించాడు గవర్రాజు.

'నీ పెళ్లాంలా కోతిలాగ వుండాలనుకున్నావా? —వాడి అదృష్టం బాగుండి అందగత్తె దొరికింది. అది వాడి లక్! దొరక్కపోవటం నీ ఖర్మ!' చెప్పుతో కొట్టినట్టు మాట్లాడేడు రాంబాబు.

'అవున్లే... పెళ్లామేమో నాతి కోతిలా వున్నా కౌగలించుకోక తప్పదుగా! ఎత్తు పళ్లదాన్ని మొగుడు ముద్దెట్టుకోవటం మానేస్తాడా? గుడ్డిదైనా కుంటిదైనా ఇష్టపడి చేసుకున్నాక దూరంగవుంటే సంసారం గడిచేదెట్లా?' నొచ్చుకుంటూ మాట్లాడేడు గవర్రాజు.

'అందుకే బాడ్ కామెంట్స్ మానుకో!' హితవు పలికాడు రాంబాబు.

'నా బాధ అది కాదురా... పావలా పెట్టి పెళ్లానికి మల్లెపూలు కొనడానికి వెనకాడే వెధవ! అంత అందమైన పెళ్లాన్ని ఏం సుఖపెట్టి ఏడుస్తాడూ అని!'

'మనకెందుకురా? వాడిని వాడి పెళ్లామే ఎడమకాలితో తంతుంది...!'

గవర్రాజు నోటికి గోద్రేజ్ లాక్ పడ్డట్టయింది! నిజమే భజగోవిందం కాపీనంగాడే పిల్లికి బిచ్చం పెట్టడు. ఎంగిలి చేత్తో కాకిని తోలడు.

పెళ్లి ఖాయమైన తర్వాత మూడుగదుల పోర్షన్ ఒకటి అతి చీప్‌గా అద్దెకి తీసుకున్నాడు. అదొక పాతకాలం పెంకుటి కొంప. అదే అతగాడి దృష్టిలో ఇంద్రభవనం. గోడల పెచ్చులూడిపోయినా, సున్నం కొట్టించి పాతికేళ్లయినా... ఎట్లాగో సర్దుకుపోవచ్చులే అనుకున్నాడు.

గేటు పిల్లర్‌కి పలక మీద చాక్‌పీస్‌తో తన పేరు, డిగ్రీ, వృత్తి వివరాలు వ్రాసి, నులక తాడుతో దాన్ని (పలకని) వేలాడదీశాడు. పదే పదే దాన్నే చూసి తెగముచ్చపడి మురిసిపోయాడు. ఓ యాభై పెట్టి నేమ్ ప్లేట్ చేయించి డబ్బు వృధా చేయటం కంటే పలక మీద రాసి గేటుకు వేలాడదీయటమనే ప్రక్రియ అత్యద్భుతంగా వున్నదనిపించింది భజగోవిందానికి!

'మేరేజ్‌కి మమ్మల్ని పిలవలేదు సరే, ఇంటికి పిల్చి కాఫీ అయినా ఆఫర్ చేయొచ్చుగా?' గవర్రాజు అడిగేడు.

'మా ఇల్లేమైనా హోటల్ తాజ్‌కృష్ణా అనుకున్నావా, కాఫీలు, టిఫిను ఇవ్వటానికి! నో! నాకలాంటి దరిద్రపుగొట్టు అలవాటు లేదు...' తిట్టినట్టే మాట్లాడాడు భజగోవిందం.

'పోనీ ఒకసారి మమ్మల్ని మీ ఇంటికి తీసుకెళ్లి నీ వైఫ్‌కి పరిచయం చేసి, మేం నీ ఆత్మీయస్నేహితులమని చెప్పవా?' రాంబాబు అడిగాడు.

అమ్మ రాస్కెల్స్! ఈ వంకతో ఇంటికొచ్చి మా ఆవిడ అందాన్ని చూసి వుబ్బిపోయేట్టు పొగడి నన్ను వెధవని చేసి మాట్లాడదామని మీ ఎత్తు. నో, నేను వీళ్లని చచ్చినా ఇంటికి ఆహ్వానించకూడదు. వీళ్లే కాదు, బంధువులు తప్పించి వేరెవరూ తన ఇంటి ఛాయలక్కూడా రావటానికి వీల్లేదు అంటూ భీషణప్రతిజ్ఞ పూనేడు మనసులో. పిలవనిదే ఇంటికెప్పుడూ రావటానికి వీల్లేదని తెగేసి చెప్పాడు.

అమ్మ రాస్కెల్స్! ఈ వంకతో ఇంటికొచ్చి మా ఆవిడ అందాన్ని చూచి వుబ్బిపోయేట్టు పొగడి నన్ను వెధవని చేసి మాట్లాడదామని మీ ఎత్తు. నో, నేను వీళ్లని చచ్చినా ఇంటికి ఆహ్వానించకూడదు. వీళ్లే కాదు, బంధువులు తప్పించి వేరెవరూ తన ఇంటి ఛాయలక్కూడా రావటానికి వీల్లేదు అంటూ భీషణప్రతిజ్ఞ పూనేడు మనసులో.

ఫ్రెండ్ మాటలకు బిత్తరపోయారు గవర్రాజూ, రాంబాబూ.

000

ఈ నాడు లాయరే అయినా, ప్రాక్టీసు పెరిగి ఒక నాటికి మొగుడు హై కోర్టు జడ్జి అయినా కాకపోతాడా అనే గంపెడంత ఆశతో, భజగోవిందాన్ని పెళ్లాడటానికి ఇష్టపడింది ప్రత్యూష.

ప్రత్యూష అంటే అట్లాంటి ఇట్లాంటి ఆడది కాదు. బి.ఏ. లోకల్ డిప్యూటీ ప్రిన్స్‌పాల్ దగ్గర్నుంచి, లో లెవెల్లో వున్న ప్యూనుగాడి దాకా, ప్రత్యూష అందచందాలకు ముగ్ధులై వీధి కుక్కల్లా వెంట తిరిగేవారు. ఆమె ఓరచూపు కోసం ఆరాటపడి చచ్చేవాళ్లంతా!

ప్రత్యూష కాపురానికి ఇంట్లో అడుగు పెట్టిన తొలి రోజే అద్దె ఇంటి వైభోగం చూసి కళ్లు తిరిగి పడిపోయింది.

పగలు, రాత్రి అనే తేడా లేకుండా పహారా కాసే పందికొక్కులు, ఎలుకలు. వంటింట్లో బొద్దింకలు, బల్లులు. దొడ్డి వేపున్న ప్రహరీ కూలిపోగా లోనికి షికారుకొచ్చే వరహాలు, కుక్కలు. ఇంతకంటే ప్రత్యక్షనరకం ఎక్కడా లేదురా భగవంతుడా అనుకుంది.

పుట్టింట్లో పూటకో చీర కట్టి, బ్యూటీ పార్లర్ కెళ్లి గంటల తరబడి మాలిష్ చేయించుకునే తనకు ఇలాంటి దుర్గతి పట్టినందుకు, ప్రత్యూష ప్రాణం విలవిల్లాడిపోయింది.

ప్లీడర్‌ని చేసుకోవటానికి వొప్పుకోవటంలో ఆంతర్యం, సొంత బంగళా అన్ని హంగుల్తో వుండకపోతుందా మొగుడికి? ఓ మారుతీ కారైనా లేకుండా వుంటుందా? ఫ్లాట్, బిగ్ సైజు కలర్ టీవీ, ఇంట్లో నౌకర్లూ, చాకర్లు వుండకపోతారాని ఆశించిన తన ఆశ నిరాశే అయింది.

ఇంట్లో పాదం మోపిన తొలి రోజే తాను ఏయే పనులు ఎలా ఎలా చేయాల్సిందీ భజగోవిందం ఏకరువు పెట్టాడు.

'చూడూ నేను ఇంట్లో కాఫీ, టీ లాంటివి తాగను. ఇంటికెవరొచ్చినా, ఐ మీన్ బంధువులు గాని, ఫ్రెండ్స్ గాని, ఇతరులు గాని, నువ్వు ఆ వచ్చిన అతిథులకు రాచమర్యాదలు చేయక్కర్లేదు. కాఫీలు, టిఫిన్లు చేసి వేడివేడిగా వడ్డించక్కర్లేదు. నువ్వసలు ఇంట్లో పొయ్యే రాజెయ్యక్కర్లేదు!'

ఇంకా ఏమేం చెప్తాడో మొగుడని గుడ్లు మిటకరించి చూస్తూ మండిపోయింది శిలాప్రతిమలా ప్రత్యూష.

వీ రంటే కోర్టుకెడతారు. అక్కడ తింటారు, తాగుతారు (అదే కాఫీ). ఇంట్లో వున్న నా మాటేమిటి? ఆకలి కడుపుతో మలమల మాడి పస్తులుండి చావల్సిందేనా? అని అడగాలనుకుంది కానీ ప్రత్యూష నోరు పెగల్లేదు.

'ఆ పాయింట్‌కే వస్తున్నా! నేను అలా కోర్టుకు వెళ్లిన అర్ధగంటలో ఇంటికి నీ కోసం టిఫిన్, ఫ్లాస్క్‌లో కాఫీ వచ్చేస్తుంది. మధ్యాహ్నం లంచ్ కూడా కారియర్లో నీ కళ్ల ముందు వచ్చి వాల్తుంది. అంటే, నువ్వు కష్టపడవలసిన అవసరం లేదన్నమాట

అండర్‌స్టాండ్?' తన మనసులోని వుద్దేశ్యాన్ని బైటపెట్టాడు భజగోవిందం.

హమ్మయ్య! బ్రతుకు జీవుడా, నేను పస్తులుండే పన్లేదన్న మాట అనేసి గొణుక్కుంది మనసులో.

సుందరసుకుమారలావణ్యవతివైన నా వైఫా, నిన్ను కష్టపెడతానా చెప్పు? లేలేత తమలపాకుల్లా వున్న నీ చేతులు కంది పోవూ?అరటి పూలకు మల్లే మృదువుగా వున్న నీ పాదాలు నొప్పి పుట్టవూ? అందుకే ఈ ఏర్పాట్లన్నీ! లాయర్ కోర్టులో అటూ ఇటూ పచార్లు చేస్తూ మాట్లాడినట్టు బుల్లి లెక్చర్ దంచాడు ఇంట్లో తిరుగుతూ.

అబ్బ! నేనంటే మీ కెంత ప్రేమండీ! మనసులోనే డ్రీమ్ సీన్ ఇమేజిన్ చేసుకుంది ప్రత్యూష. బ్రేక్ ఫాస్ట్, లంచ్ సంగతి సరే. మరి డిన్నర్ మాటేమిటి? ఇంట్లో సామాన్లేవీ లేవు కదా... అంటూ తన సందేహాన్ని వెలిబుచ్చింది.

'చూడూ! నేన్నీ భర్తని! అలాంటి నాతో ద్వంద్వార్థాలు. వ్యంగ్యార్థాలుండే పదాలు వాడుతూ మాట్లాడకూడదు. నేను సహించను. ఎత్తిపొడుపు మాటలు నిషిద్ధం! పేరున పిలిస్తే అబ్జక్ట్ చేస్తా! ఇంట్లో కూడా నువ్వు నన్ను 'లాయర్‌గారూ' అనో 'మిలార్డ్' అనో సంబోధించాలి. అండర్‌స్టాండ్?'

ఓరి నా హజ్బెండో! ఒక్క రోజులో నిన్ను ఆసాంతం అర్థం చేసుకోగలిగాను కదురా... అనే భావన పుట్టి పడేట్టు భర్త ముఖంలోకి చూసింది.

'నీ దృష్టిలో నేను హేండ్సమ్ హీరోని కాకపోవచ్చు. అయినా ఇష్టపడి చేసుకున్నావు గనుక, ఇంట్లో అంతా నా ఇష్టప్రకారమే జరగాలి! ఆడపెత్తనం నాకు బొత్తిగా నచ్చదు. చిరాకు!'

అండర్ స్టాండ్ అనేకదా అనబోతావ్! సంపూర్ణంగా అర్థమైంది మహాప్రభో అనాలనుకుంది కానీ నోరు మెదపలేదు ప్రత్యూష.

'రాత్రి భోజనం విషయానికొస్తే, ప్రతి రోజూ చెరి రెండు చపాతీలో, పుల్కాలో ఉడిపీ హోటల్ నించి తెస్తాను. ఇద్దరం ఆరగిద్దాం. ఆరోగ్యానికి మంచిది. కొలెస్టెరాల్ పెరగదన్నమాట! తెల్సిందా?'

నువ్వు లాయరువే అనుకున్నాను, డాక్టర్‌వి కూడానా?— సెబాష్... నా జన్మ ధన్యమైంది... తనలో తాను అనుకుంది. మొగుడికి వేపకాయంత కొస వెర్రి కూడా వుంది కామోసు అనుకుంది. ఖర్చు విషయంలో పిసినారిని మించినవాడని గ్రహించింది.

'నెక్స్ట్ పాయింట్ కొస్తాను. నువ్వు నా పర్మిషన్ లేకుండా షాపింగ్ కంటూ బజారెళ్లరాదు.'

'ఎందుకనీ ...' బేస్ వాయిస్‌లో అడిగింది.

'పిచ్చి మొహమా! సిటీలో దొంగెవరో, దొరెవరో తెలీదు. కొత్తగా పెళ్లి అయినదానివి కదాని మెడ నిండా నగలు... అదే మీ పుట్టింటివారు పెట్టినవి. దిగేసుకుని వీధిలో కెడితే, క్షణంలో మాయమౌతయ్. చైన్ స్నాచర్స్ నీకు తెలీకుండా నీ వొంటినున్నవి బహుసునాయాసంగా కాజేస్తారు. తర్వాత లబోదిబోమన్నా ప్రయోజనం వుండదు. నేనా... మళ్లీ కొత్తవి చేయించను. బంగారం అంటే నాకు ఎలర్జీ. పవిత్రమాంగల్యాన్ని జాకెట్‌లో భద్రపరచుకోవటం నేర్చుకో! లేకపోతే కె.డి.గాళ్లు దాన్ని పుటుక్కున తెంపేస్తారు... సారీ కాజేస్తారు. ఆ తర్వాత పోయిన మాంగల్యం ఎట్టాగూ పోయింది కాబట్టి నేన్నీ మొగుణ్ని కాదంటావ్. నేను నీ భర్తనని చెప్పుకు ఏడ్వటానికి 'తాళి' అనే ఎవిడెన్స్ వుండదు. కోర్టు కెళ్లినా 'లా' ఒప్పుకోదు. మనిద్దరం భార్యాభర్తలమని లబలబ కొట్టుకున్నా, నెత్తీ, నోరూ మొత్తుకున్నా కోర్టు వారు నమ్మి ఏడవరు...'

పెద్ద ఎత్తున ఎన్నికల ముందు అభ్యర్థి మైక్ ముందు నిలబడి వుపన్యసించినట్టు, భజగోవిందానికి వొళ్లంతా చెమట పట్టింది మనిషి నీరసించాడు. గబగబా వెళ్లి అలమర్లో విన్న గ్లూకో పొట్లం అందుకుని, రెండు స్పూనులు నోట్లో వేసుకుని మని స్తిమితపడ్డాడు.

000

కోర్టు నుండి ఇంటికి రాగానే భజగోవిందానికి మతిపోయినట్ట యింది.

వంటింట్లో కొత్త గ్యాస్ స్టౌ, రెండు నిండు సిలిండర్లు, మూల బియ్యపు బస్తా. బిగ్ బజార్ సూపర్ మార్కెట్నుంచి తెచ్చి నట్టు అనిపించే నెలసరి వంటకు కావలసిన సరకులు. కాఫీ పొ పొట్లాలు. చక్కెర. చిన్న కుటుంబానికి సరిపోయేటంత స్టీల్ సామాను. ఫ్రిజ్. కలర్ టీవీ. వీటిన్నింటినీ చూసి 'బేరు'మన్నాడు

'ఇవన్నీ ఎక్కడవి? నిన్ను చూడటానికని మీ డాడీ వస్తూ ఇంత సామాను లారీ కేసుకొచ్చాడా?'

'ఇది మరీ బాగుంది. మీరు పంపారని చెప్పి మీ క్లైంట్ల ఎవరో వచ్చి ఇవన్నీ పెట్టి వెళ్లాడు. ఇవన్నీ మన కోసమేనట.. సంబరపడుతూ చెప్పింది ప్రత్యూష.

'ఆ కేసు గెలిచిన సన్నాసి ఫీజు క్యాష్ గా ఇవ్వకుండా ఇవన్నీ తెచ్చిపడేశాడా?' పళ్లు పటపటా కొరికాడు.

'క్యాష్ కూడా ఇచ్చాడండీ! ఇదిగో ఈ బ్రీఫ్ కేసులో పెట్టి మ తెచ్చి ఇచ్చాడు. అతను వెళ్లాక తెరిచి చూశాను. లక్ష రూపాయ కు పైగా వుంది. అన్నీ వంద రూపాయల నోట్ల కట్టలే!'

'ష్! పెద్దగా అరవకు. ఇదంతా బ్లాక్ మనీ అనుకోగలరు అంతా కష్టార్జితం. ఆరు నెలలు కోర్టులో వాదించి వాదించి చి రికి గెలిపించాను. కేసు గెలిచినందుకు అతగాడు, అదే ఇవన్నీ తెచ్చిన నా క్లైంట్ కోటి రూపాయలకు లాభపడ్డాడు. అందుకే న ఫీజు కింద ఏదో ఉడతాభక్తిగా అవీ... ఇవీ తెచ్చి ఇచ్చాడు' అనే భజగోవిందం కూడా మురిసిపోయాడు. డబ్బు రేపు బేంక్ ఎకౌంట్లో వేసుకోవచ్చనేసి జాగ్రత్త చేశాడు.

తాను కాపురానికి కొచ్చాక మొదటిసారిగా భర్త కోర్టులో కేస గెల్చి బోలెడు సంపాదించినందుకు గబగబా వెళ్లి వేడి కా తెచ్చింది.

ఇద్దరూ వన్ —బై —టూ ఒకరినొకరు చూసుకుంటూ తాగార

000

తెల్లారింది!

తొమ్మిదిగంటలు అవుతుండగా వీధిలో వున్న కిరాణా కొట్ట వాడి దగ్గరకెళ్లి, విషయం చెప్పి అతగాడిని వెంటపెట్టుకొచ్చి ఇంట్లో క్రితం రోజు క్లయింట్ తెచ్చిన బియ్యం బస్తా, సరకుల వగైరా అన్నీ పట్టుకుపొమ్మన్నాడు.

ఇదంతా గమనిస్తున్న ప్రత్యూషకి విషయం అర్థం కాలేదు 'ఎందుకండీ ఇవన్నీ ఇచ్చేస్తున్నారు?' అడిగింది భర్తని.

'ఎందుకా? ఇవన్నీ ఇంట్లో దేనికి దండగ? వీటిని పట్టికె షావుకారు మనకు డబ్బిస్తాడు. వీటిని చూస్తూ నువ్వు వంట చేస్తా నంటావ్! ఇంట్లో పొయ్యి రాజేయటానికి వీల్లేదని లోగ చెప్పాను. మర్చిపోయావా?'

'తిండి కోసం తెచ్చుకున్నవి ఎవరైనా అమ్ముకుంటారా?' నివ్వెరపోయింది.

'నువ్వు నోర్మూసుకో! —నీకేం తెలీదు. నా పద్ధతి ఇంతే.' మొండిగా జవాబిచ్చాడు.

షావుకారు సరకు పట్టుకెడుతూ ఖరీదు కట్టి సాయంత్రం వ పుకొస్తే డబ్బిస్తానన్నాడు.

ఇటువంటి కాపీనంగాడిని పెళ్లాడానెందుకురా దేవుడాని బో మంది ప్రత్యూష! కొందరంతే! పుట్టుకతో వచ్చిన బుద్ధులు పు కలతో గాని పోవు... తిట్టుకుంది మనసులో!